ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

ఆదివారం, 11 ఆగస్టు 2024 www.prajaaswaramdaily.com 2 PM

సాగర్‌కు పోటెత్తిన పర్యాటకులు

నల్లగొండ, ఆగస్టు 11 (ప్రజాస్వరం) : నాగార్జునసాగర్ అందాలను చూడటానికి పర్యాటకులు పోటెత్తారు. ఎగువనుంచి భారీగా వరద వస్తుండటంతో సాగర్ గేట్లను ఎత్తివేసిన విషయం తెలిసిందే. దీంతో డ్యామ్ పైనుంచి కృష్ణమ్మ కిందికి దూకుతుండగా చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో సాగర్‌కు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో వారిని డ్యామ్ పరిసరాల్లోకి రాకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రధాన డ్యామ్, పవర్ హౌస్ పరిసరాల్లో వెళ్లకుండా ఆంక్షలు అమలుచేస్తున్నారు. కాగా, తుంగభద్ర డ్యామ్ గేట్లు తెరవడంతో భారీగా వరద వస్తున్నది. అదివారం సాయంత్రానికి వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతుంది.

సీతారామా ప్రాజెక్ట్
ట్రయల్ రన్ సక్సెస్..

ఈ నెల 15న ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

3 పంపు హౌస్‌లు సిద్ధం

పరిశీలించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం జిల్లా వైరాలో 15న సీఎం బహిరంగ సభ

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 11 (ప్రజాస్వరం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామా ప్రాజెక్టు పంప్ హౌస్-2ను తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ పంప్ హౌస్ నిర్మాణం పూర్తి కావడంతో ఈ నెల 15న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఆ రోజు ఖమ్మం జిల్లా వైరాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం గోదావరి జలాల నుంచి 67 టీఎంసీల కేటాయింపునకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి సాగులోకి తేవాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటిపారుదల శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ అనుమతులు తుది దశకు చేరుకున్నాయని, గోదావరి రివర్ మేనేజ్ మెంట్ బోర్డు వద్దకు చేరాయని మంత్రి ఉత్తమ్ ప్రస్తావించారు. అదే సమయంలో సుప్రీంకోర్టుతో పాటు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల అనుమతులపై దృష్టి సారించి సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. కాలువల నిర్మాణానికి అడ్డుగా ఉన్న రైల్వే క్రాసింగ్ ల వద్ద నిర్మాణాలు ఆగకుండా శాఖాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

ఖమ్మం జిల్లా తరపున కృతజ్ఞతలు

మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆగస్టు 15 న సీతారామ ప్రాజెక్టు రాజీవ్ లింక్ కెనాల్ సీఎం చేత ప్రారంభం ఉంటుందని తెలిపారు. గోదావరి జలాలను కృష్ణా జలాలను అనుసంధానం చేయనున్నామన్నారు. ఆనాడు వైఎస్ఆర్ 2400 కోట్ల తో రాజీవ్ ఇందిరా సాగర్ ప్రతిపాదన చేశారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రిడిజైన్ పేరుతో రెండు వేల కోట్ల 18000 కోట్ల కు పెంచారన్నారు. 8000 కోట్లు ఖర్చు పెట్టిన ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు.గత ప్రభుత్వం ఇరిగేషన్ ను విధ్వంసం చేసిందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. అన్ని ప్రాజెక్టు లను గాడి లో పెడుతున్నామని తెలిపారు.

గోదావరి-కృష్ణా అనుసంధానం

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఆగస్టు 15 న సీతారామ ప్రాజెక్టు రాజీవ్ లింక్ కెనాల్ సీఎం చేత ప్రారంభం ఉంటుందని తెలిపారు. గోదావరి జలాలను కృష్ణా జలాలను అనుసంధానం చేయనున్నామన్నారు. ఆనాడు వైఎస్ఆర్ 2400 కోట్ల తో రాజీవ్ ఇందిరా సాగర్ ప్రతిపాదన చేశారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రిడిజైన్ పేరుతో రెండు వేల కోట్ల 18000 కోట్ల కు పెంచారన్నారు. 8000 కోట్లు ఖర్చు పెట్టిన ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు.గత ప్రభుత్వం ఇరిగేషన్ ను విధ్వంసం చేసిందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. అన్ని ప్రాజెక్టు లను గాడి లో పెడుతున్నామని తెలిపారు.

బూట్లలో కోటి బంగారం

హైదరాబాద్, ఆగస్టు 11 (ప్రజాస్వరం) : ఎన్ని నిమాలు పెట్టినా అధికారుల కళ్ళుగప్పే స్మగ్లర్లు స్మార్ట్ గా దొంగతనాలు చేసుకుంటు పోతున్నారు. ఇటీవల వి విమానాశ్రయాల్లో హాసిన కిలోల కొద్దీ బంగారం పట్టుబడుతోంది. తాజాగా శంషాబాద్ విమానాశ్రయంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికుడి వద్ద ఒక కోటి ఆరువేల రూపాలయ విదేశీ బంగారం పట్టుకున్నారు కస్టమ్స్ అధికారులు. దుబాయ్ నుంచి విదేశీ బంగారం స్మగ్లింగ్ చేస్తున్న ప్రయాణికున్ని డీఆర్ఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు బయలు దేరాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోగానే కస్టమ్స్ అధీపర్లను హాసి విత్తరపోయాడు. అయినా ఏమీ తెలియనట్టు ఎయిర్ పోర్టులోనే అటు ఇటు తిరగసాగాడు. దీంతో అతనిపై అధికారులకు అనుమానం వచ్చింది. అంతర్జాతీయ నిష్క్రమణ వద్ద అనుమానిత ప్రయాణీకుడి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్దకు వెళ్లి తన లగేజ్ ను తనిఖీ చేయగా బిత్తర పోయారు. తన బూట్ లో కూడా బంగారం వుందని చెప్పడంతో షాక్ కు గురయ్యారు.

అతని వద్ద నుండి విదేశీ బంగారం పట్టుకున్నారు. ప్రయాణికుడు దాచిపెట్టిన బ్యాటరీ ఆకారంలో ఉన్న రెండు పెద్ద మెటల్ బార్, ఎదమ పూ అతని బ్యాక్ ప్యాక్‌లో పసుపు రంగ లోహపు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ బంగారం విలువ ఒక కోటి ఆరు వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. బంగారం బరువు 1390.850 గ్రాములు ఉంటుందని దానిని సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రయాణికుని బూట్లు, బ్యాక్‌ప్యాక్‌ను స్కానింగ్ చేయగా బయటపడ్డ విదేశీ బంగారం పట్టుబడింది అధికారులు వెల్లడించారు. కేసునమోదు చేసుకుని అతనిని అదుపులో తీసుకుని విచారిస్తున్నట్టు తెలిపారు. ఇంతకు ముందుకూడా బంగారం సరఫరా చేశాడా? అనే దానిపై అరా తీస్తున్నారు.

15 నుంచి పవిత్రోత్సవాలు

తిరుమల, ఆగస్టు 10 (ప్రజాస్వరం). తిరుమల శ్రీవారి ఆలయంలో 3 రోజులపాటు పవిత్రోత్సవాలను టీటీడీ నిర్వహించనుంది. ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజులపాటు జరిగే పవిత్రోత్సవాలకు 14న అంకురార్పణం శాస్త్రోక్తంగా జరగనుంది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక జరిగిన దోషాలు, భక్తులు యాత్రికలు తెలియక చేసిన తప్పులు వల్ల ఈ దోషం రాకుండా నివృత్తి కోసం టీటీడీ ఏటా పవిత్రోత్సవాలు నిర్వహిస్తోంది. శ్రీవారి ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలను అర్చకులు నిర్వహించనున్నారు. తిరుమల ఆలయంలో 15-16 శతాబ్దాల వరకు పవిత్రోత్సవాలు జరిగినట్టు ఆధారాలు ఉండగా, 1962 నుంచి టీటీడీ పవిత్రోత్సవాలను పునరుద్ధరించింది.

అయ్యా రేవంత్.. సుంకిశాల ఘటపై చర్యలేవి?

బీఆర్ఎస్ పార్టీ ట్వీట్

హైదరాబాద్, ఆగస్టు 11 (ప్రజాస్వరం): అయ్యా రేవంత్ సుంకిశాల ఘటపై చర్యలేవి, ఆ సంస్థను బ్లాక్ లిస్ట్ లో ఎందుకు పెట్టలేదు అని బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ చేసింది. కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కూలిపోయిన సుంకిశాల రిటైనింగ్ వాల్ అని ట్విట్టర్ లో వీడియో పోస్ట్ చేస్తూ.. ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశింది. ఈ సందర్భంగా..అయ్యా రేవంత్ రెడ్డి.. సుంకిశాల ఘటన జరిగి వారం రోజులు దాటినా ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు, ఎందుకు అపుతున్నారు? అని ప్రశ్నించింది. అంతేగాక ఆ ఎకైస్సిగ్ బ్లాక్ లిస్ట్‌లో ఎందుకు పెట్టడం లేదు? అని నిలదీసింది. ఇక సుంకిశాల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మేము డిమాండ్ చేస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చింది.

హాస్యాస్పద వ్యాఖ్యలు మానుకో రేవంత్ : కేటీఆర్

హైదరాబాద్, (ప్రజాస్వరం): తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినేలా సీఎం మాట్లాడొద్దంటూ మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన, శక్తివంతమైన రెవెన్యూ మిగులు రాష్ట్రంగా తెలంగాణ ఉండేదని కేటీఆర్ తెలిపారు. కానీ, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులతో సమానం అంటూ సీఎం హాస్యాస్పద ప్రకటనలు చేయడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికే కేన్సర్ టెక్నాలజీ తెలంగాణను వదిలి గుజరాత్‌కు వెళ్లిపోయిందని, కార్పొరేట్ హాస్పిటల్స్ సెన్సెక్స్ తరలిపోయిందని అన్నారు. ఇక అమరరాజా కూడా వెళ్లిపోతే అది తెలంగాణ పారిశ్రామిక రంగానికి వచ్చి విపత్తులాగే తాము భావిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

కవితకు రేపు బెయిల్..!

సుప్రీంకోర్టులో విచారణకు రానున్న బెయిల్ పిటిషన్

ఆరోగ్య కారణాలతో మంజూరుచేసే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 11 (ప్రజాస్వరం) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సోమవారమే బెయిల్ మంజూరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమె దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానుంది. వారం రోజుల పాటు ఢిల్లీలో హైలెవల్ సీక్రెట్ చర్చలు జరిపి వచ్చిన కేటీఆర్.. తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో చేసిన చిట్ చాట్‌లో మెడికల్ గ్రౌండ్స్ పై కవితకు బెయిల్ వస్తుందన్న సంకేతాలు ఇచ్చారు. వచ్చేవారం కవితకు బెయిల్ వస్తుందని. ఫ్రాన్సెస్ లో ఉందని ఆయన చెప్పుకొచ్చారు. ఆయన చెప్పిన మాటల ప్రకారం, కవిత బెయిల్ పిటిషన్ సుప్రీంకోర్టులో లిస్టు అయినట్టుగా బయటకు వచ్చింది. కవిత పదకొండు కేసేల బరువు తగ్గారని, హెల్త్ ఇష్యూస్ ఎక్కువగా ఉన్న కారణంగా మెడికల్ గ్రౌండ్స్ మీద బెయిల్ కోరితే, కోర్టు సంతృప్తి పడితే, మరో కేసులో అంటే ఈడీ కేసుల్లో కూడా బెయిల్ వచ్చినట్లే. పదహేడు నెలల పాటు జైల్లో ఉన్న సిసోడియాకు కూడా సుప్రీంకోర్టు బెయిల్ వచ్చింది. వచ్చే వారం కేజ్రీవాల్ కు కూడా బెయిల్ వస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ నైజుకు నేతల్ని జైల్లో పెట్టిన సమయానికి పొంతన లేదన్న వాదన ఉంది. వేల కోట్ల అవినీతి చేసిన వాళ్లు కూడా అంత కాలం జైల్లో ఉండలేదన్న భావన ప్రజల్లో ఉది. కవిత మార్చి 15న అరెస్టయ్యారు. మిగిలిన వారు అప్రూవర్లుగా మారితే బెయిల్ ఇచ్చేశారు. కవిత మాత్రమే జైల్లో ఉన్నారు.